గట్టులోని అంబాభవాని ఆలయం, (ఇన్‌సెట్‌లో భవానీమాత)

నేటినుంచి అంబాభవాని ఉత్సవాలు

గట్టు, నవంబర్ 18 : గట్టులో అంబా భవానీ ఉత్సవాలు 19వ తేదీ నుంచి ప్రా రంభం కానున్నాయి. ఉత్సవాలను విజయ వంతం చేయడానికి గ్రామ పంచాయతీ అధికారులు, సోమవంశ సహస్రార్జున క్షత్రి య సమాజ్(ఎస్ఎస్కే) ఏర్పాట్లు చేస్తోం ది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకున్నది. ప్రభ, రథోత్స వాన్ని సంబంధించి తేరుతోపాటు ఆలయా న్ని సుందరంగా తీర్చిదిద్దారు. 19వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు నిర్వహించే పందిరి పూజ, పటం కార్యక్ర మంతో అంబా భవాని ఉత్సవాలు ప్రారం భం కానున్నాయి. అదే రోజు రాత్రి 9గంట లకు ప్రభోత్సవాన్ని నిర్వహిస్తారు. 20వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు కల శపూజ, 11గంటలకు బిందెసేవ చేపడు తారు. అదేరోజు రాత్రి 9గంటలకు రథో త్సవం, 21వ తేదీ పల్లకీ సేవ, 22వ తేదీన అమ్మవారికి జలాభిషేకం నిర్వ హిస్తారు.

క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్సవాల సందర్భంగా క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, గ్రామ నాయకుడు రామకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో 21వ తేదీ గురువార అజీమ్ మాస్టర్(డీ డాన్స్, హైదరాబాద్), ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ హరిప్రసాద్(మిమిక్రి, మ్యాజిక్) వారిచే సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించనున్నారు. 22న గ్రామ సింహాలకు పరు గుఉందెం పోటీలు, 24న సందెరాళ్లు పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అంద జేస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 18 : రైతులు కొ ను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మండలం లోని తాడిపర్తి, బుద్ధారం, చాకలిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కోను గోలు కేంద్రాలను సోమవారం ఆయ న వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు వైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేస్తుం దని, ఈ నెలలో రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమచేయడం జరుగు తుందన్నారు. పంటలకు మద్దతు ధరతో పాటు, సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అదేవి ధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అధికా రులు తగు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో డీఏడీఆర్‌డీ అధికారి అరుణతోపాటు సత్యశీలారెడ్డి, పర్వతాలు, శాంతన్న, లోకారెడ్డి, శేఖర్, సుధాకర్‌రావు, రామకృష్ణ, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



తాడిపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి

సర్వేకు ప్రజల సహకారం బాగుంది

- సమగ్ర సర్వేను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు రవిచంద్ర

మానవపాడు, నవంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజల సహకారం బాగుందని రాష్ట్ర సమగ్ర సర్వే పరిశీలకుడు రవిచంద్ర అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో ఆయన ఇం టింటి సర్వేను పరిశీలించారు. ఎన్యుమ రేటర్లతోపాటు అంగనవాడీ టీచర్లు, పంచా యతీ కార్యదర్శులు చేపడుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తప్పులు లేకుండా సర్వే చే పట్టాలన్నారు. ప్రజలు కూడా తమ సమా చారాన్ని సర్వేకు వచ్చిన వారికి అందిస్తు సహకరిస్తున్నారన్నారు. ఆయన వెంట డీఎ ఫ్ఓ నాగరాజు, తాసీల్దార్ వహీదాఖా తూన్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు ఉన్నారు.

సర్వే పరిశీలించిన అధికారులు

పాన్‌గల్, నవంబర్18 : మండలకేం ద్రంతోపాటు అన్నారం, మాందాపూర్, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, రేమద్దుల గ్రామాల్లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కొనసా గుతున్నది. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో రఘురా ములు సందర్శించి సర్వే కార్యక్రమాన్ని పరిశీలిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న సర్వే ఫార్మె ట్‌లో అన్ని అం శాలు నమోదు చేయాలని ఎన్యుమనేట ర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తది తరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే

మల్దకల్, నవంబర్ 18 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వ హి స్తున్న ఇంటింటి సర్వేను సోమవారం జిల్లా సీఈవో కాంతమ్మ పరిశీలించారు. అలాగే మండలంలోని తాటికుంట, అడవిరా ములు చెర్వు, ఎల్కూర్, మద్దెలబండ, పెద్దతండా తదితర గ్రామాల్లో అధికారులు ఇంటిం టి సమగ్ర సర్వేను నిర్వహించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో ఆంజ నేయురెడ్డి, ఎంపీ వో రాజ శేఖర్, సూపర్‌వైజర్లు, కార్యద ర్శులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయాలి

అయిజ, నవంబర్ 18 : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కొనసాగుతు న్నది. సోమవారం అయిజ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో ఫార్మా ట్‌లో అంశాలను పూర్తిగా నమోదు చేయాలని అధికారులు సూచిం చారు. ఫార్మెట్‌లోని అంశాలపై ప్రజలను చైతన్యం చేసి సమగ్ర వివరాలను నమోదు చేయాలన్నారు. తప్పొప్పులకు తావులేకుం డా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ : ఇద్దరు మృతి

వనపర్తి టౌన్, నవంబర్ 18 : జిల్లా కేంద్రం లారీ, బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు వనపర్తి మం డలం చిమన గుంటపల్లి గ్రామానికి చెందిన శివుడు(19), బాలకృష్ణ (20) కలిసి వన పర్తి నుంచి చిమనగుంటపల్లి గ్రామానికి బైకుపై వెళ్తుండగా మార్గమధ్యలో గ్రామ శివారులో ఉన్న షిరిడి సాయి వే బ్రిడ్జి వద్ద వడ్ల లారీ కాంట వేసు కొని డ్రైవరు అజాగ్ర త్తగా ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా సడెన్‌గా వెనుకకు తీయడం వల్ల బైకు నడు పుతున్న శివుడితోపాటు బాలకృష్ణ లారీ వెనుకాల టైరుకు గుద్దుకొని కిందపడి అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతు న్నట్లు ఎస్సై వెల్లడించారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

గట్టు, నవంబర్ 18 : అన్నద మ్ములు, వారి కుమారుల మధ్య జరి గిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొం దుతూ కర్నూలు దవా ఖానలో సోమ వారం మృతి చెందాడు. ఈ ఘటన ఈనెల 15వ శుక్రవారం మండలంలోని ఆర గి ద్దలో చోటుచేసుకున్నది. ఎస్సై కేటీ మల్లేశ్ కథనం ప్రకారం సోదరులు దళిత మల్లన్న, కుంటన్న పొలాలు పక్కపక్కనే ఉన్నాయి. కాగా కుంటన్న అతని కుమారుడు హుస్సే న్, తిమ్మప్ప గొర్రెలను మల్లన్న పొలం వైపు తీసు కొని వస్తుండగా అడ్డ గించాడు. ఈ సమమంలో హుస్సేన్ ఎడ్లబండి కర్రతో మల్లన్నపై దాడిచేయడంతో మల్లన్న తలకు బల మైన గాయ మైంది. కుటుంబ స భ్యులు వెంటనే ఆయనను గద్వాల ఏరియా దవా ఖానకు తరలించారు. అనంతరం మెరు గైన చికిత్స కోసం కర్నూలు దవా ఖానకు తర లిం చగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేర కు హత్యగా కేసు నమోదు చేసి సీఐ శ్రీని వాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- వనపర్తి జిల్లాలో 8,312 మంది అభ్యర్థులకు గానూ 4,564 మంది హాజరు
- 3,747 మంది గైర్హాజరు
- గద్వాల జిల్లాలో 8,570 మందికి 4,756 మంది హాజరు
- 3,814 మంది గైర్హాజరు

వనపర్తిలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 18 : వనపర్తి జిల్లావ్యా ప్తంగా ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు నిర్వ హించిన గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం పేపర్-3 పరీక్ష కోసం మొత్తం 8,312 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 4,564 మంది హాజరయ్యారు. 3,747 మంది అభ్యర్థులు పరీ క్షకు గైర్హాజరైనట్లు పరీక్షల కోఆర్డి నేటర్ రాంనరేశ్‌యా దవ్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను ఎస్పీ రావుల గిరి ధర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి బీఎడ్ కళా శాల, ప్రభుత్వ డిగ్రీ కళా శాల కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మొదటి రోజు ఆలస్యంగా వచ్చిన వారిని పరీక్షా కేంద్రాలకు అనుమతిం చకపోగా సోమవారం జరిగిన మూడో పేపర్‌కు అభ్యర్థులు హాజ ర య్యారు. పరీక్షా కేంద్రాలను వనపర్తి డీఎస్పీ వెంక టే శ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ నరేశ్, సీఐ కృష్ణ తదితరులు పరీక్షించారు.

రెండో రోజు ప్రశాంతంగా..

గద్వాల, నవంబర్ 18 : జిల్లా కేంద్రంలో రెండో రోజు జరిగిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగి శాయి. అభ్యర్థుల కోసం జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 8,570మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4,756 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 3,814మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్షకు 55.49 మంది అభ్యర్థులు హాజర య్యారు.

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

మదనాపురం, నవంబర్ 18 : మండలంలోని దుప్పల్లి, నెల్విడి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యక ర్తలు గొల్ల లక్ష్మన్న, బడుగుల రాములు, కురుమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ మహబూ బ్‌నగర్‌లోని నవోదయ, ఎస్వీఎస్ దవ ఖానాల్లో చికిత్స పొందుతు న్నారు. మండల నాయకుల ద్వారా విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సోమవారం ఆయా దవ ఖానాలకు వెళ్లి బాధితులను పరామర్శిం చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిం చాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు యాద గిరి, మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య, దుప్పల్లి మాజీ సర్పంచ్ శివ, బీఆర్ఎస్ మదనా పురం గ్రామా ధ్యక్షుడు బాలకృష్ణ, కొత్తపల్లి మాసన్న, మనో జ్ కు మార్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ప్రావిజినల్ లిస్ట్ విడుదల

వనపర్తి టౌన్, నవంబర్ 18 : వైద్యా, ఆరోగ్యశా ఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా వివిధ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించామని, దర ఖాస్తు చేసిన వారి ప్రావిజినల్ లిస్ట్‌ను విడుదల చేసి నట్లు మెడికల్ కళా శాల అధికారి శ్రీనివాసులు సోమ వారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19నుంచి 23 వరకు అప్లికే షన్‌తోపాటు సంబంధించిన జిరాక్స్ సెట్ల ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో అం దిం చి లిస్ట్‌ను సరిచూసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు www.wanaparthy. telangana.gov.in వె బ్‌సై ట్‌లో సరిచూసుకోవాలని, 8639397082, 8555 802369 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

అవగాహనతో మాట్లాడాలి

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 18 : వాస్తవాలు తెలుసు కొని అవగాహనతో మాట్లాడాలని బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా పాత బజారులో ఉన్న దర్గాను తొలగించి నల్ల చెరువు కట్టపై అప్పటి మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించారన్నారు. సొంత ఖర్చులతో నిర్మించిన దర్గాపై అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్‌లో మాట్లాడారని, అప్పుడు దర్గాను నిర్మించిన మేస్త్రీలు కానీ, కూలీలు కానీ స్టీల్, సిమెంట్ షాపుల వారిని అడిగితే ఎవరు కట్టారో చెప్తారని, నల్ల చెరువుపై ఉన్న దర్గా దగ్గరికి వచ్చి ప్రమాణం చేసి నిర్మాణం ఎవరు చేశారో చెప్పాలని, ప్రత్యేక సమావేశాలు పెట్టి కాంగ్రెస్ నాయకులు ప్రజ లను గందర గోళంలోకి నెట్టవద్దన్నారు. మాజీ మంత్రి ముస్లింలకు దూరదృష్టితో వనపర్తి అభివృద్ధి ఎంతో చేశా రని అన్నారు. షాదీఖానాలకు రూ.2కోట్ల 80 లక్షలతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఖబ్రస్తాన్ ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ రూ.13ల క్షలతో నిర్మాణం చేప ట్టినట్లు వివరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు జహం గీర్, గులాం ఖాదర్, స్టార్ రహీం, జమిల్, వహీద్, ఖాదర్, ముజ్జు, ఖాదర్‌పాషా, నవాజ్ తదితరులు ఉన్నారు.

బాలికను వేధించిన యువకుడికి జైలు శిక్ష

ధరూరు, నవంబర్ 18 : మైనర్ బాలికను వేధిం చిన యువకుడికి సంవత్సరం జైలు, రూ.రెండువేల జరి మానా విధించినట్లు ఎస్సై అబ్దుల్ షుకూర్ తెలిపారు. మండలంలోని వామన్‌పల్లి గ్రామానికి చెందిన నీళ్ల బావి ఆంజనేయులు 2021 సంవత్సరంలో బాలికను వేధించగా కేసు నమోదైంది. సోమవారం గద్వాల ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్టు జడ్జి నిందితుడికి ఒక సంవత్సరం కఠినకారాగార శిక్ష విధిం చడంతోపాటు రూ.2వేల జరి మానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

తిరుపతిరెడ్డిలేని లోటు పూడ్చలేనిది

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామారెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, బండ్ల

అలం పుల్ చౌరాస్తా, నవంబర్ 18 : రాజకీయాల్లో తన దైన శైలిలో ప్రత్యర్థులను కూడా తనవైపు తిప్పుకునే రాజ కీయ నాయకుడు తిరుపతిరెడ్డి అని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆయన లేనిలోటు ఎవరూ తీర్చలేరన్నారు. సోమవారం తిరుపతిరెడ్డి పార్థివ దేహా నికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి, ఎమ్మె ల్యేలు విజ యుడు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌ప ర్సన్ సరితమ్మ, ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీ సత్యనారా యణ, సీఐ రవి బాబుతోపాటు పలువురు రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివా ళులర్పించి అం తిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్సీ చల్లా మాట్లాడుతూ ఆడపిల్లలు అందరూ చదువు కోవాలని పోత్ర హిలచేవారని, ప్రతి ఒక్కరినీ తన మను షులుగా చేసుకు నేరిని అలాంటి ఒక గొప్ప వ్యక్తి లేక పోవడం చాలా బాధాకరమన్నారు. అనంతరం ఐజీ సుమతితోపాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ, ఎమ్మె ల్యేలు విజయుడు, బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి ఓదార్చి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.

కన్నీరుమున్నీరైన కలుగొట్ల

తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి తండ్రి తిరుప తిరెడ్డి ఆదివారం మృతి చెందడంతో కలు కొట్ల గ్రామం లో ప్రజలు కన్నీ టిపర్యంతమయ్యారు. సోమవారం నిర్వ హించిన అంత్యక్రియల్లో వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు, రాజ కీయ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతిరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామారెడ్డి, ఎమ్మెల్యే విజయుడు

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : బండ్ల

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, నవంబర్ 18 : పేద ప్రజల ఆరోగ్య పరిర క్షణే ప్రభుత్వ ధ్యేయమని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమో హ న్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూ రైన రూ.7ల క్ష 38వేల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, నాయకులు బండారి భాస్కర్, గడ్డంకృష్ణారెడ్డి, ప్రతా ప్ గౌడ్, రాధాకృష్ణారెడ్డి, రమేశ్‌నా యుడు, గోపిరెడ్డి, వాసు, రాధాకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కనకదాస్ జయంతి పాల్గొన్న ఎమ్మెల్యే

కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన కనక దాస్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హ న్‌రెడ్డి పాల్గొని కనకదాస్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమ కులస్తులకు ఆరాధ్య దేవుడు కనకదాస్ అని, కురుమ కు లస్తుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడన్నారు.

కేటీదొడ్డి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు

కేటీదొడ్డి, నవంబర్ 18 : మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో భక్త కనకదాసు 537వ జయంతి వేడుకలను కురుమ కులస్తులు ఘనంగా నిర్వ హించారు. భక్త కనకదాసుకు పూలమాలలు వేసి పూజ లు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి హాజరై మాట్లా డారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కురుమ హనుమంతు తదిత రులు పాల్గొన్నారు.

కనకదాసును ఆదర్శంగా తీసుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు

గట్టు, నవంబర్ 18 : కనకదాసును ఆదర్శంగా తీసు కుని ముందుకు సాగాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు పిలు పునిచ్చారు. మండలకేంద్రం గట్టులో కురుమ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు ఆధ్వర్యంలో కనకదాసు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ కురుమ కులస్తులు అన్నిరంగాల్లో ఎదగాలని కోరారు. కార్యక్ర మంలో కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాసు జయంతి

అయిజ రూరల్, నవంబర్18 : మండలంలోని సంకాపురం, కుర్వపల్లి, వెంకటా పురం, యాపదిన్నె, బింగిదొడ్డి, తూంకుంట, చిన్నతాండ్రపాడు, ఎక్లాస్ పు రం తదితర గ్రామాల్లో సోమవారం కనకదాసు జయం తిని ఘనంగా నిర్వ హించారు. సంకాపురం గ్రామంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాముడు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డి నేటర్ పల్లయ్యతో కలిసి కనకదాసు చిత్రప టాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో తిమ్మప్ప, కృష్ణ, రాముడు, బజా రి, రుక్కన్న, గోపాల్, నాగరాజు, సవారి, చిన్నతి మ్మప్ప, ఈరన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, నవంబర్ 18 : తన కీర్తనల ద్వారా సమా జంలోని అసమానతలను రూపుమా పేం దుకు కనకదా సులు కృషి చేశారని పలు వురు పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంతోపాటు పెద్దొడ్డి, ఎల్కూర్, పాల్వాయి, బిజ్వారం తదితర గ్రామాల్లో కనకదాసు జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాదరావు, పెద్దొడ్డి

పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేత బాసు హనుమంతు

గ్రామంలో మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి, కేశన్న గౌడు తోపాటు చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్‌లో

ధరూరు, నవంబర్ 18 : గొల్ల కురుమల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలను సోమ వారం కురుమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్ర మాల్లో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, ఎన్‌హె చ్ఎస్ నేత రంజిత్‌కుమార్‌తోపాటు కురుమ సంఘం నాయ కులు పెద్ద కిష్టన్న, శ్రీనివాసులు, సీతారాములు, అడవి ఆంజ నేయులు, అమరవాయి కృష్ణారెడ్డి, డీఆర్ శ్రీధర్, రాజారెడ్డి, పాలపాలెం ఆనం డ్డౌడ్, ధరూరు రవి, హ నుమంతు, సవారన్న, రవీంద్రనా యుడు, సీసల వెంక ట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, నవంబర్ 18 : మండలంలోని కొండపల్లి, జమ్మిచేడు, కుర్వపల్లి, ఎర్రవల్లి, ఈడిగోని పల్లి గ్రామాల్లో సోమవారం స్వరకర్త భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భం గా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో కురుమ వెంకటేశ్, భాస్కర్, అనిల్ కుమార్, పరమేశ్, శ్రీను, మన్యం, వెంకట్రా ములు, వేణు, నరేశ్, శ్రీరాములు ఉన్నారు.

రైతులు పప్పుధాన్యాలు సాగుచేయాలి

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 18 : రైతులు పప్పు ధాన్యాలను సాగు చేస్తే అధికలా భాలు సాధిస్తారని వ్యవ సాయ అధికారి నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం అలంపూర్ మండలంలోని భీమవరంలో జాతీయ ఆహారభద్రత పథకం 2024-25 కింద పప్పు ధాన్యా ల సాగుపై ప్రదర్శన క్షేత్రం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పప్పు ధా న్యాల పంటలను ప్రోత్సహించడం కోసం భీమవరంలో రైతులకు 125 మందికి పప్పుశనగ పంట విత్తన రకం ఎన్ జీఎజీ-49 మినికిట్స్ కింద డెమో ఇచ్చారు.



మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

మృతుడి కుటుంబానికి బీరం పరామర్శ

పాన్‌గల్, నవంబర్18 : మండలంలోని కిష్టా పూల్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కిశోర్‌నాయక్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుం బాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో కిశోర్ నాయక్ కీలకంగా పనిచే సేవారని, ఆయన కుటుం బాన్ని పార్టీ పరం గా ఆదుకుం టామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, వీరసాగర్, చంద్రు నాయక్, తిల క్‌గౌడ్, నవీన్‌రెడ్డి, రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వీపనగండ్ల, నవంబర్ 18 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రా ల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని డీసీసీబీ వైర్మన్ మామి ళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోపల్ దిన్నే, పుల్గర్ చ్ఛ గ్రామాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను ఆయన ప్రారం భించారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, నారా యణ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గంగిరెడ్డి, సింగయ్యశెట్టి పాల్గొన్నారు.

దర్గాలో మాజీ ఎంపీపీ పూజలు

మదనాపురం, నవంబర్ 18 : కొత్త కోట మండలం నాంచారమ్మ పేటలో కొలు వుదీరిన అబ్దుల్‌షా ఖాద్రి దర్గాలో సోమవారం మాజీ ఎంపీపీ గుంత మౌనిక ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం తీవ్ర సంక్షో భంలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అష్టకష్టాలు ప డుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలు తీరాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలి చేలా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అల్లా బక్షా, మాజీ సర్పంచ్ చంద్రకళ, మాజీ ఎంపీటీసీ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌నాయక్, గులాబీ గోవిందు, కృపాకర్‌రెడ్డి ఉన్నారు.

గేదెలను కాపాడిన బీఆర్ఎస్ నాయకులు

మదనాపురం, నవంబర్ 18 : కొత్తకోట మండలం వడ్డెవాటకు చెందిన నాగమ